ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 09.07.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. తన ఆస్ట్రేలియా పర్యటనతో భారత్-ఆస్ట్రేలియా సంబంధాలు సరికొత్త శిఖరాలకు చేరుకున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు.

2. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఈరోజు న్యూఢిల్లీలో సరిహద్దు జిల్లాల పోలీసు సూపరింటెండెంట్ల సదస్సు జరిగింది.

3. తెలంగాణలోని బీబీనగర్ ఎయిమ్స్ ను దేశంలోనే అత్యుత్తమ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు.

4. గచ్చిబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ - యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ లో ప్రారంభించారు.

5. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఈరోజు బ్రిస్టల్‌లోని కౌంటీ గ్రౌండ్‌లో నాల్గో టీ20 మ్యాచ్ జరుగుతుంది.

**PM-MELBOURNE**

ఆస్ట్రేలియాలోని మార్వెల్ స్టేడియంలో జరిగిన మెల్‌బోర్న్ మీట్స్ మోదీ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగించారు. గత 12 ఏళ్లలో ఇది తన మూడో ఆస్ట్రేలియా పర్యటన అని , ఈ హ్యాట్రిక్ పర్యటనతో భారత్-ఆస్ట్రేలియా సంబంధాలు సరికొత్త శిఖరాలకు చేరుకున్నాయని ప్రకటించారు. 10 లక్షల మందికి పైగా ఉన్న భారతీయ ప్రవాస సమాజం ఇరుదేశాల ద్వైపాక్షిక మైత్రికి బలమైన పునాది అని కొనియాడారు.

**MELBOURNE--AUSTRALIA--PM-MODI**

ఎక్కువగా ఎదగాలి , మరిన్ని విజయాలు సాధించాలి అనే మంత్రంతో అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ఒక శక్తివంతమైన కార్యాచరణను ప్రధానమంత్రి వివరించారు.

**PM-ON-GROW-MORE-ACHIEVE-MORE**

చిప్స్ నుండి ఓడల వరకు విస్తరించిన తయారీ రంగాన్ని ప్రస్తావిస్తూ.. . ఎలక్ట్రానిక్స్ , ఆటోమొబైల్స్, ఫార్మాస్యూటికల్స్ లో 'మేక్ ఇన్ ఇండియా ' ఒక గ్లోబల్ బ్రాండ్‌గా మారిందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్ గా భారత్ అవతరించిందని, వందే భారత్, నమో భారత్ రాపిడ్ రైలు వ్యవస్థలు వేగంగా విస్తరిస్తున్నాయని తెలిపారు. భారతదేశం త్వరలోనే ఒక దేశీయ అంతరిక్ష స్టార్టప్ తన సొంత రాకెట్ ద్వారా ఉపగ్రహాన్ని ప్రయోగించనుందని ప్రధానమంత్రి వెల్లడించారు.

**PM-ON-CHANDRAYAN**

2030 కామన్వెల్త్ గేమ్స్, 2036 ఒలింపిక్స్ ఆతిథ్యం కోసం భారత్ సిద్ధమవుతున్న తరుణంలో క్రీడా రంగంలో పరస్పర సహకారం పెరగాలని ఆకాంక్షించారు.

ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ మాట్లాడుతూ.. . ఈ సదస్సులోని అద్భుతమైన ఉత్సాహం ఇరుదేశాల భాగస్వామ్య బలానికి నిదర్శనమని, భారతీయ సమాజం రెండు దేశాల బంధాన్ని కలిపే ఒక 'సజీవ వారధి' అని కొనియాడారు.

**NSD**

**FOREIGN SECY BRIEFING**

భారత్, ఆస్ట్రేలియాల మధ్య సంబంధాలు అత్యంత శక్తివంతం గా, వేగంగా వృద్ధి చెందుతున్నాయని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి స్పష్టం చేశారు. ఈ మధ్యాహ్నం మెల్‌బోర్న్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడు తూ మిస్రీ... రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక భాగస్వామ్యం వాణిజ్యం , రక్షణ, ఇంధన రంగాలతో సహా పలు కీలక రంగాలలో నిరంతరం బలపడుతోందని పేర్కొన్నారు.

**NSD**

**EVE. HM-SP CONFERENCE**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఈరోజు న్యూఢిల్లీలో సరిహద్దు జిల్లాల పోలీసు సూపరింటెండెంట్ల సదస్సు జరిగింది. జమ్మూ కాశ్మీర్ , పంజాబ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ , ఈశాన్య రాష్ట్రాలతో కూడిన సరిహద్దు ప్రాంతాల ఎస్పీలతో పాటు కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సరిహద్దు రక్షణను మరింత బలోపేతం చేయడం , చొరబాట్లు, అక్రమ వలసలను అరికట్టడంతో పాటు డ్రోన్ల ముప్పు , మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడం వంటి కీలక అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న జనాభా మార్పులపై అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఈ సమీక్ష జరిగింది.

**NSD**

**జేపీ నడ్డా**

యాదాద్రి భువనగిరి జిల్లా , బీబీనగర్ ఎయిమ్స్ ను దేశంలోనే అత్యుత్తమ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. ఈరోజు బీబీనగర్ ఎయిమ్స్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించి , నిర్మాణ పనులను పరిశీలించారు. వెయ్యి కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం కొనసాగుతున్న ఎయిమ్స్ లో 87 శాతం పనులు పూర్తయ్యాయని , ప్రస్తుతం 24 విభాగాలు పని చేస్తున్నాయని తెలిపారు. రోజుకు సుమారు 1,800 మంది ఓపీ రోగులకు

సేవలు అందుతున్నాయని, టెలీమెడిసిన్, పరిశోధన, వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు.  2014 తర్వాత దేశంలో కొత్తగా  23 ఎయిమ్స్ లకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు.

బైట్ ... జేపీ నడ్డా

**పీటీసీ, యాదాద్రి భువనగిరి**

**TELANGANA SPORTS EXCELLENCE**

గచ్చిబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ - యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  ఈరోజు హైదరాబాద్ లో  ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా విశ్వవిద్యాలయానికి సంబంధించిన అధికారిక లోగో , వెబ్‌సైట్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.  ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు , రాజ్యసభ సభ్యురాలు పీటీ ఉష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణలో క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు ,  అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ఈ స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ , యూనివర్సిటీ ఎంతగానో దోహదపడతాయని ఈ సందర్భంగా ప్రముఖులు ఆశాభావం వ్యక్తం చేశారు.  ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి , ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ ,  స్పోర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. కిషోర్  , పలువురు క్రీడాకారులు, పాల్గొన్నారు.

DESK

## INDIA RUSSIA

న్యూఢిల్లీలో జరిగిన 14వ జాయింట్ వర్కింగ్ గ్రూప్ సమావేశంలో భారత్, రష్యాలు ఉగ్రవాదంపై ఉమ్మడి పోరాటానికి పిలుపునిచ్చాయి. సరిహద్దు ఉగ్రవాదంతో పాటు, ఐక్యరాజ్య సమితి 1267 ఆంక్షల కమిటీ జాబితాలోని ఉగ్రవాద సంస్థలు  , వారి అనుబంధ గ్రూపులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇరుదేశాలు నిర్ణయించాయి.

**NSD**

**EVE CRICKET - 4th T20**

భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఈరోజు బ్రిస్టల్‌లోని కౌంటీ గ్రౌండ్‌లో నాల్గో టీ20 మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 10 గంటలకు

ప్రారంభమవుతుంది. ప్రస్తుతం ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత జట్టు 0-2తో వెనుకబడి ఉండటంతో, సిరీస్‌లో నిలవాలంటే ఈ మ్యాచ్‌లో ఖచ్చితంగా గెలవాల్సిందే. మూడో మ్యాచ్‌లో భారత్ 125 పరుగుల తేడాతో ఓటమి పాలుకావడంతో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, కోచ్ గౌతమ్ గంభీర్‌లపై తీవ్ర ఒత్తిడి నెలకొంది. మరోవైపు హ్యారీ బ్రూక్ నేతృత్వంలోని ఇంగ్లాండ్ జట్టు ఈ మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని చూస్తోంది.

**NSD**

**GAURAV::RZ** **EP-II** **09.07.2026**

**PM-MELBOURNE**

Addressing a roaring crowd at Marvel Stadium for the historic "Melbourne Meets Modi" reception, Prime Minister Narendra Modi declared that the India-Australia alliance has scaled remarkable new heights.

Completing a diplomatic "hat-trick" with his third visit to Australia over twelve years, the Prime Minister hailed the vibrant, one-million-strong diaspora as a foundational pillar of bilateral friendship.

The Prime Minister outlined a powerful roadmap for a future-ready, developed India driven by the mantra 'Grow More, Achieve More.' Highlighting a manufacturing ecosystem stretching "from chips to ships," he noted that "Make in India" is a global brand across electronics, automobiles, and pharmaceuticals. India's rapid infrastructure modernization took center stage, with the Prime Minister spotlighting the country's rise as the world's third-largest metro network alongside the swift expansion of semi-high-speed Namo Bharat Rapid Rail and Vande Bharat systems.

Turning to strategic security and innovation, the Prime Minister highlighted the global credibility of India's indigenous defense platforms, specifically citing the definitive anti-terror strikes executed under Operation Sindoor. He also celebrated India's emergence as the world's third-largest startup ecosystem, noting an upcoming milestone where a domestic space startup will launch a satellite using its own rocket. Looking ahead, he invited closer sports collaboration as India prepares to host the 2030 Commonwealth Games and contends for the 2036 Olympics.

Crucially, the Prime Minister emphasized the universal mantra of "Nagrik Devo Bhava," reiterating that when India extends a helping hand during crises-like Operation Brahma in Myanmar or Operation Sagar Bandhu in Sri Lanka-it never looks at the color of a passport.

Australian Prime Minister Anthony Albanese celebrated the rally's palpable energy. Recalling his deep connection to India that began as a backpacker in 1991, Albanese lauded the diaspora as a multicultural powerhouse driving Australia's prosperity and hailed the community as the ultimate "living bridge" anchoring an unstoppable partnership. A report:

***SUHAS RAM, AKASHVANI NEWS, MELBOURNE.***

**<><><>SUHAS RAM/ MELBOURNE/ MAIL/ 1741 HRS**

**SHAILESH DP-I 09.07.2026**

**EVE. HM-SP CONFERENCE**

Union Home Minister Amit Shah is chairing a conference of Superintendents of Police SPs from border districts in New Delhi today. Superintendents of Police from border states and Union Territories, including Jammu and Kashmir, Punjab, Uttarakhand, Rajasthan, Gujarat, Uttar Pradesh, Bihar, West Bengal and the northeastern state are participating in the conference. Senior officials of the Home Ministry are also attending the conference. The conference is aimed at strengthening the country's border security framework by assessing the prevailing situation in vulnerable frontier regions and identifying measures to improve enforcement. The meeting assumes significance amid the Centre’s intensified campaign against illegal immigration, which has been an organised attempt to alter the demographic composition of districts located along the international border in the eastern part of the country. Apart from infiltration, illegal immigration and demographic changes, border security, drone threats and narcotics trafficking are expected to be discussed during. The conference is also taking place against the backdrop of the Centre’s decision to constitute a high-level committee a few months ago to examine the extent of demographic changes taking place in different parts of the country and identify the factors responsible for them.

**<><>ANUPAM/1700 HRS**

**GAURAV EP I 9.7.26**

**FOREIGN SECY BRIEFING - early**

Foreign Secretary Vikram Misri today said the relationship between India and Australia is a dynamic and fast growing one. Briefing media in Melbourne this afternoon, Mr Misri said the bilateral partnership has consistently deepened across multiple sectors, including trade, defence and energy. He said strategic conversions have accelerated in many areas and economic cooperation has deepened.

**(S/B FOREIGN SECRETARY)**

**<><>Suparna/1700 hrs**

**GAURAV EP-II 09.07.2026**

**EVE CRICKET - 4th T20**

In Men's Cricket, India will face England in the fourth T20 International of the five-match series at the County Ground in Bristol tonight. The match will begin at 10 PM IST. Indian team trail the series 0-2, making this a must-win game to stay alive. Captain Shreyas Iyer and head coach Gautam Gambhir are under pressure after India's 125-run defeat in the third T20 match. Hosts England, led by Harry Brook, will aim to seal the series with another victory, while India hopes to bounce back and force the contest into the final T20 International in Southampton on Saturday. Earlier, England defeated India by 4 wickets in the second T20 International in Manchester. The first match between both the sides ended with no result due to rain.

<><><>**PARAS/NET/CB/1730 HRS**

**GAURAV EP I 9.7.26**

**INDIA RUSSIA**

India and Russia have called for concerted action against terrorists and terrorist groups, including those listed in the UNSC 1267 Sanctions Committee and their proxy groups and affiliates. The 14th meeting of the India-Russia Joint Working Group on Counter Terrorism took place in New Delhi yesterday. The meeting was co-chaired by Secretary (West) in the Ministry of External Affairs, Sibi George and Deputy Minister of Foreign Affairs of Russia, Dmitry Lyubinsky. Representatives of relevant departments and agencies from both sides also participated in the meeting. Both sides condemned terrorism in all its forms and manifestations, including cross-border terrorism. They condemned the terrorist attack in Pahalgam on 22 April 2025 and the terror incident near Red Fort on 10th November 2025, in the strongest terms.

External Affairs Ministry said in a statement that the two sides shared their experiences in countering terrorism and agreed to enhance cooperation to address challenges of violent extremism, radicalization, terror financing and the use of new and emerging technologies and digital financial technologies for terrorist purposes. They discussed the current and emerging terrorist threats at the global and regional level. Both sides reaffirmed their commitment to strengthening counter-terrorism cooperation in bilateral as well as multilateral platforms including at the UN, BRICS, and SCO.

**<><>Suparna/1657 hrs**